ప్రజాశక్తి
సోమవారం 1 ఏప్రిల్ 2024
5
అనంతపురం





సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప

టిడిపిలో ఆగని అసమ్మతి రాగం..!

అనంతపురం, గుంతకల్లులో ఆత్మీయ సమావేశాలు

ధర్మవరంలో కూటమి నేత జి.సూర్యనారాయణ సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్టు ఆశించిన భంగపడిన అనంతపురం, గుంతకల్లు టిడిపి నేతలు అసమ్మతిరాగం వినిపిస్తూనే ఉన్నారు. టిడిపి తుది జాబితా విడుదల చేసినప్పటి నుంచి ఈ రెండు నియోజకవర్గాల్లోనూ మాజీ ఎమ్మెల్యేల అనుయాయులు ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తూనే ఉన్నారు. టిడిపి కార్యాలయాలను ధ్వంసం చేశారు. అటో ఇటో తేల్చుకుంటామంటూ సవాళ్లు విసిరారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు రెండు నియోజకవర్గాల్లోనూ ఆత్మీయ సమావేశాలు సైతం నిర్వహించారు. అనంతపురం నగరంలోని కమ్మ భవనంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఆత్మీయ సమావేశం పేరుతో నిర్వహించిన ఈ సమావేశం కాస్త బలప్రదర్శనలాగానే సాగింది. పెద్దఎత్తునే ఆయన అనుయాయులు అక్కడికి చేరుకున్నారు. అయితే ఈ సమావేశంలో ప్రభాకర్ చౌదరి ఒక స్పష్టతనిచ్చారు. తాను పార్టీ వీడబోనని చెప్పారు. అయితే ఏమి చేయాలన్నది అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. టిడిపి అభ్యర్థి విషయంలో పునరాలోచించాలని ఆయన అనుయాయులు మరికొంత మంది డిమాండ్ చేశారు. అయితే ప్రభాకర్ చౌదరి తాత్కాలికంగా తటస్థంగా ఉండాలన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఇదే తరహాలో గుంతకల్లులోనూ మాజీ ఎమ్మెల్యే జితేందర్ గౌడ్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనూ ఆయన కూడా పార్టీని వీడబోనని చెప్పడం గమనార్హం. అయితే తటస్థ వైఖరిని కొంత కాలం తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయాన్ని అనుయాయులతో వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

ఇప్పటికే ఇద్దరు అవుట్

జిల్లాలో ఇప్పటికే ఇద్దరు పార్టీని వీడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు ముఖ్యమంత్రి సమక్షంలో శనివారం నాడు వైసిపిలో చేరారు. ఇది మరువక ముందే టిడిపికి మరో షాక్ తగులుతోంది. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా టిడిపికి రాజీనామ చేశారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి సమక్షంలో ఆయన వైసిపిలో చేరనున్నారు. ఒకవైపు ఇద్దరు మాజీలు అసంతృప్తితో ఉండగా, మరో ఇద్దరు నాయకులు ఏకంగా పార్టీనే మారారు. ఎన్నికల సమయానికి టిడిపిలో ఇంకెన్ని మార్పులు చేర్పులు జరగనున్నాయో...

ధర్మవరం కమలంలోనూ ఆగని అసమ్మతి

ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే జి.సూర్యనారాయణ అభ్యర్థి అని మొదట అనుకున్నారు. ఆయన ప్రచారమూ ప్రారంభించారు. అయితే చివరి నిమిషంలో ఆయన కాకుండా సత్యకుమార్‌కు కేటాయించారు. దీంతో జి.సూర్యనారాయణ అసంతృప్తితో ఉన్నారు. ఆయన స్వతంత్రంగా పోటీ చేస్తారన్న ప్రచారమూ నడుస్తోంది. అయితే కొంత సమయం వేచి చూసి నిర్ణయం తీసుకోవాలన్న యోచనలోనున్నట్టు తెలుస్తోంది.



కేంద్రానివి వినాశకర పద్ధతులు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-గుంతకల్లు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రెండు రాజ్యాంగబద్ధమైన సిబిఐ, ఈడీ సంస్థలను దుర్వినియోగం చేస్తూ వినాశకర పద్ధతులను అవలంభిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఓ.నల్లప్ప విమర్శించారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విరాళాలు పొందడం కోసం బిజెపి రెండు వినాశకర పద్ధతులను అనుసరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రకృతి సంపదను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం, ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టడం చూస్తుంటే వినాశకర పద్ధతులు స్పష్టంగా కనిపిస్తాయన్నారు. 'దాడులు-విరాళాలు' అనే పద్ధతిని నీతిబాహ్యంగా మేళవించిందన్నారు. అక్రమంగా పొందిన డబ్బుతో ఒకవైపు ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి, ఎన్నికైన ప్రత్యర్థి పార్టీల ప్రభుత్వాలను కూల్చడానికి వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. అందుకే మోడీ పాలనలో 13 రాష్ట్రాల్లో ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాల స్థానంలో బిజెపి పాలిస్తోందన్నారు. మరికొన్ని రాష్ట్రాల్లో అలా పాలించడానికి నిత్యం బెదిరింపులకు తెగబడుతోందన్నారు. మరోవైపు మతం, ధర్మం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ కంపెనీలు, పాలక పార్టీలకు మధ్య రహస్య ఆర్థిక బంధం ఎంత బలంగా పెనవేసుకుందో ఎన్నికల బాండ్ల వ్యవహారం కొంతైనా బట్టబయలు చేసిందన్నారు. నీతి, జాతి, దేశభక్తి, దైవభక్తి లాంటి మాటల గారడీల వెనుక దేశ పాలకులు జరిపిన కుతంత్రాలు సుప్రీంకోర్టు తీర్పుతో కొన్ని వెలుగులోకి వచ్చాయన్నారు. నల్లడబ్బు వెలికితీత, అవినీతి అంతం అనే పదాలకు ఇడి, ఐ.టి దాడులు, సోదాలకు అర్థాలు వేరులే అని రుజువైందన్నారు. దేశ ప్రజలకు వేల ధర్మోపదేశాలు (మన్ కీ బాత్) చేసిన స్వయం ప్రకటిత విశ్వగురువు ఏలుబడిలో ప్రజాస్వామ్యానికి ఎంత భయంకరమైన చీడ పట్టిందో తేటతెల్లమైందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనం చేయడం, అవినీతిని చట్టబద్ధం చేయడం, రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేయడం, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడమనే బిజెపి దుష్టపన్నాగంలో భాగమే అన్నారు. 2017లో మనీ బిల్లు రూపంలో వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల విధానం ఆ పార్టీ ఆశించినట్లుగానే రూ.వేల కోట్లను సొంతం చేసుకుని ప్రజాస్వామ్య పునాదులను పెకిలించడానికి ప్రయత్నిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీప్రసాద్, కసాపురం రమేష్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు రామునాయక్, ఓబులేష్, అబ్దుల్లా, షాషా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సహజ వ్యవసాయ పద్ధతుల పరిశీలనకు విదేశీ విద్యార్థులు

ఎఎఫ్ ఎకాలజీ యాప్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

సహజ వ్యవసాయ పద్ధతులను తెలుసుకునేందుకు లండన్ కింగ్స్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఆదివారం అనంతపురం జిల్లాకు వచ్చారు. ఎఎఫ్ ఎకాలజీ వారి ఆధ్వర్యంలో రాప్తాడు మండలంలోని రామినేపల్లి గ్రామంలో పర్యటించారు. 'సమాజానికి తిరిగివ్వాలి' అన్న లక్ష్యంతో ఈ విద్యార్థులు ఇక్కడికి వచ్చి సహజ వ్యవసాయ పద్ధతులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రామినేపల్లి గ్రామానికి చెంది రైతు మందా ఆంజినేయులు , కృష్ణమ్మలు ఘన జీవామృతం తయారీ విధానాన్ని చేసి చూపించారు. దీన్ని మొక్కలు ఏ రకంగా వినియోగించాలన్నది చేసి చూపించారు. రసాయనాలేవీ వాడకుండా సహజ సిద్ధమైన సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం ఏ రకంగా చేయవచ్చునన్నది తమ ఒకటిన్నర ఎకరం పొలంలో ఆ ఇద్దరు రైతు దంపతులు చేసి చూపించారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో సహజ వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్న 15 మంది రైతులతో సమావేశమయ్యారు. వారు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు.

సహజ వ్యవసాయ పద్ధతుల యాప్ ఆవిష్కరణ

సహజ వ్యవసాయ పద్ధతులను తెలియజేసే విధంగా రూపొందించిన యాప్‌ను ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో లండన్ కింగ్స్ పూర్వ విద్యార్థుల సమక్షంలో దీన్ని ఆవిష్కరించారు. దీని ద్వారా సహజ పద్ధతుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకునే వీలు ఉంటుందనిఈ సందర్భంగా వైవి.మల్లారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు కో ఆర్డినేటరు అమర రుద్రయ్య, సిఎన్ఎఫ్ ప్రాజెక్టు కో ఆర్డినేటరు ఖలీల్ అహమ్మద్, హరి సాయి మీనా ఆకాశ్ పొడ్డర్, తేజ త్రిబువన్ , జాకీర్ హుస్సేన్, హర్ష, అఖిల్ రవి, మీడియా కో ఆర్డినేటరు రమేష్ సుసర్ల పాల్గొన్నారు.

గన్ ఫైరింగ్ విజేత కెటిఎస్ విద్యార్థి

రాయదుర్గం రూరల్ : స్థానిక కే. టి. ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎకనామిక్స్ చదువుతున్న ఎన్.సి.సి క్యాడేట్ హేమంత్ గన్ ఫైరింగ్ లో విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ రఘురాం మూర్తి తెలిపారు. అనంతపురంలో జరిగిన ఎన్.సి.సి ఇంటర్ కాలేజ్ ఫైరింగ్ కాంపిటీషన్లో జిల్లాలో ఎన్నికైన క్యాడేట్లలో ఒక్కడిగా, అనంతపురం డివిజన్ డిగ్రీ కళాశాలల నుంచి ఎన్నికైన ఒకే ఒక్క విద్యార్థిగా విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఎన్.సి.సి. కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, అధ్యాపకులు హేమంత్ ను అభినందించారు.



గన్ ఫైరింగ్‌లో పాల్గొన్న హేమంత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-గుత్తి

వచ్చే ఎన్నికల్లో తమను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ అన్నారు. ఆదివారం మండలంలోని బాచుపల్లి గ్రామ సమీపంలో ఉన్న బాట సుంకులమ్మ ఆలయంలో అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా పట్టణంలోకి చేరుకున్నారు. అనంతరం పట్టణంలోని గాంధీ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలకు వెళ్లాల్సిందే తప్ప పోలీస్‌స్టేషన్‌కు వెళ్లరాదన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే తమపై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. గుమ్మనూరు జయరామ్ అంటే ఎమ్మెల్యేకు దడ అన్నారు. 15 ఏళ్లుగా రాజకీయం చేస్తున్నామని, ఏనాడూ తమపై పోలీస్ కేసు లేదన్నారు. తాను కల్మషం లేని వాడినన్నారు. వైసిపి కల్లిబొల్లి మాటలను నమ్మరాదన్నారు. తమది ప్రజలను ప్రేమించే గుండె కానీ ద్వేషించే గుండె కాదన్నారు. ఇక్కడ అక్కాచెల్లెమ్మలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే అయితే శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబుతోనే రాష్ట్ర పురోగతి సాధిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా చంద్రబాబు, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణ, తనను ఎమ్మెల్యేగా చేసేందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు ఈశ్వర్, సర్పంచ్ భరత్ కుమార్, నాయకులు రవితేజ, ఎంకె.చౌదరి, ప్రభాకర్‌నాయుడు, నారాయణస్వామి, ప్రభాకర్ చౌదరి, రవితేజ, పిల్లేల్లి కృష్ణయ్య, కె.గోవిందు, మాజీ సర్పంచులు శ్రీనివాస్ చౌదరి, లక్ష్మీనారాయణమ్మ, న్యాయవాది సోము, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కోసం టిడిపిలోనే ఉంటా..

అధిష్టానం పునరాలోచన చేస్తుందని ఆశిస్తున్నా

మార్పు రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ ..

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'టిడిపి కోసం ఎనలేని సేవలు అందించా.. నన్ను నమ్మి నాయకులు కార్యకర్తలు కష్ట నష్టాలు భరించి నా వెంట నడిచి పార్టీ పటిష్టత కోసం శ్రమించారు. ఐదేళ్ల పాటు పార్టీని బ్రతికించి అధికార పార్టీ ఆగడాలను అడ్డుకుని ఎన్నో కేసులు, బెదిరింపులు భరించాం, ఇతర జిల్లాలకు కూడా వెళ్లి తన వంతు కృషిచేశా.. ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా ఏ రోజు పార్టీ కోసం కలిసి వచ్చి పని చేయని వారికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి నా కేడర్ పని చేస్తూ వచ్చింది. కార్యకర్తల క్షేమం.. ఆకాంక్ష మేరకు టిడిపిలోనే కొనసాగుతా' అని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులతో స్థానిక కమ్మభవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి ప్రభాకర్ చౌదరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ 1983 నుంచి రాజకీయ జీవితం ప్రారంభించానన్నారు. నారా చంద్రబాబు నాయుడు విజనరీ విధానాలు నచ్చి పార్టీలో పని చేస్తూ వచ్చానని చెప్పారు. సామాజిక సేవ కోసమే రాజకీయాలు చేశాను తప్ప ఎలాంటి వ్యాపారాలు, ఆర్థిక సంపాదన కోసం కాదని అన్నారు. తనను నమ్మి నాయకులు, కార్యకర్తలు టిడిపి కోసం పని చేస్తూ వచ్చారన్నారు. అధికార పార్టీ ఆగడాలు అడ్డుకున్నందుకు ఎన్నో కేసులు, ఇబ్బందులు, ఆర్థికంగా నష్టాలు ఎదురైనా టిడిపి అధికారంలోకి వస్తే అన్ని సమిసిపోతాయంటూ భరిస్తూ వచ్చారన్నారు. అధిష్టానం ఏ కార్యక్రమం చేయమన్న మొక్కవోని దీక్షతో ప్రతి కార్యకర్త పని చేశాడని ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వకపోవడంతో ఆగ్రహాలు ఆవేశాలకు లోనై పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని ముగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని అన్నారు. వాట్సప్ గ్రూప్ సమాచారంతోనే వందలాది మంది తన కోసం వచ్చారంటే వారి రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిది అని అన్నారు. ఏదో తప్పుడు సమాచారంతో పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇతరులకు ఇచ్చారని ఇంకా బి ఫామ్ ఇచ్చేందుకు సమయం ఉందని అధిష్టానం పునరాలోచిస్తుందనే ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీలోనే కొనసాగుతానని అన్నారు. ఇతర పార్టీల నుంచి ఆహ్వానాలు అందుతున్నాయని, పదవులు కల్పిస్తామంటూ హామీలు కూడా వస్తున్నాయని తెలిపారు. టిడిపి కోసం ఇన్నేళ్లు పని చేస్తూ వచ్చానని కార్యకర్తలు కూడా మొండిగా పార్టీలో ఉండి సీటు సాధిద్దామని అంటున్నారని చెప్పారు. తాను కూడా పార్టీలో ఏ తప్పు చేయలేదని ఆ నమ్మకంతోనే తనకు సీటు వస్తుందనే ఆశ ఇంకా ఉందని అన్నారు. అధిష్టానం పునరాలోచించి సీటు ఇస్తే గెలిచి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామన్నారు. కాదు కుదరదు అంటే కార్యకర్తల అభీష్టం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి తీరుతానంటూ ప్రభాకర్ చౌదరి తెలిపారు.

అన్యాయం చేస్తే సహించం


తమకు ఎంతో అండగా కష్టాలు, నష్టాల్లో ఆదుకున్న నాయకుడు ప్రభాకర్ చౌదరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని టిడిపి నాయకుల, కార్యకర్తలు అన్నారు. కార్యకర్తలే పార్టీకి బలం అంటూ చెబుతున్న అధినేతకు కార్యకర్తల మనోభావాలను గుర్తించే బాధ్యత కూడా ఉందన్నారు. అనంతపురం టికెట్ ప్రభాకర్ చౌదరికి ఇవ్వాల్సిందే అన్నారు. కాదని మొండిగా స్థానికేతరునికే సీటు ఇచ్చి పోటీ చేయిస్తామంటే కార్యకర్తలుగా తమ వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

టిడిపికి అత్తార్ రాం రాం..!

నేడు సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరిక



తన రాజీనామా లేఖను చూపుతున్న అత్తార్ చాంద్‌బాషా

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్ భాషా తెలుగు దేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు పంపారు. సోమవారం కదిరిలో సిఎం జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరనున్నారు. ఈ మేరకు అత్తార్ చాంద్‌బాషా ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి వైసిపి నుండి టీడీపీలో చేరానని, పార్టీలో చేరిన తనకు అన్ని విధాలుగా అవమానాలే తప్ప తగిన గుర్తింపు లభించలేదని అన్నారు. మంత్రి పదవితో పాటు తగిన గుర్తింపును ఇస్తామని చంద్రబాబు అప్పట్లో చెప్పారని, ఆ తరువాత మాట తప్పారనివిమర్శించారు. ముస్లిం మైనార్టీల పట్ల చంద్రబాబుకు చిత్త శుద్ధి లేదని అందుకే టిడిపిలో కొనసాగలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. టిడిపిలో మైనార్టీలకు అవమానాలు తప్ప అధికారం లేదనిఆరోపించారు. కదిరి నియోజవర్గంలో ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్నారని, తనకు టికెట్ ఇవ్వకుండా చంద్రబాబు అవమానపరిచారనిఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కదిరి పట్టణంలో చంద్రబాబు ప్రజాగళం పేరుతో పర్యటించారని కనీసం తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, ఇఫ్తార్ విందు సమా చారం కూడా తెలియ పరచలేదని వాపోయారు. మైనార్టీలను మోసం చేస్తున్న టిడిపిలో కొనసాగలేకపోతున్నాని అందుకే రాజీనామా చేస్తున్నానని చెప్పారు.

నేడు సిఎం జగన్ సమక్షంలో వైసీపీలోకి అత్తార్..

కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌భాషా ఆదివారం తెలుగుదే శం పార్టీకి రాజీనామా చేశారు. మేమంతా సిద్ధం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కదిరి పర్యటనకు వస్తుం డగా.. సీఎం సమక్షంలో అత్తార్‌చాంద్‌బాషాతో పాటు ఆయన అనుచరులు సైతం వైసీపీలో చేరనున్నారు.

జెసి అస్మిత్‌రెడ్డిని గెలిపించుకుంటాం

కాకర్ల సోదరులు -జెసి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-తాడిపత్రి

నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాకర్ల సోదరులు అన్నారు. ఆదివారం తన అనుచరులో కలిసి కాకర్ల రంగనాథ సోదరులు టిడిపిలో చేరారు. ఇందులో భాగంగా ట్రైలర్స్ కాలనీ నుంచి జెసి ఇంటి వరకూ సుమారు 4000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంరం జేసీ అస్మిత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాకర్ల రంగనాథ మాట్లాడుతూ టిడిపిలో చేరుతున్న వారిని స్క్రాప్‌గా వర్ణించడాన్ని తప్పుపట్టారు. స్క్రాప్ ఎవరనేది జరగబోయే ఎన్నికల అనంతరం తెలుస్తుందన్నారు. జెసి కుటుంబానికీ, తమకూ విడదీయరాని బంధం ఉందన్నారు. అయితే కుటుంబంలో చిన్నపాటి కలతలు రావడం సహజమన్నారు. అన్నీ సమిసిపోయి కుటుంబ సభ్యులంలా ఒక్కటయ్యామన్నారు. తనను పార్టీలు మారుతున్నానని మర్శించే నాయకులు గతంలో ఎన్నిపార్టీలు మారారో గుర్తించుకోవాలని హితవు పలికారు. జేసీ అస్మిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే తమ ముందున్న లక్ష్మమన్నారు.



జెసి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న కాకర్ల సోదరులు

ప్రజాశక్తి www.prajasakti.com

వాలంటీర్ల సేవలను అడ్డుకోవడం బాధాకరం

ప్రజాశక్తి-రాయదుర్గం

ప్రజలకు పింఛన్లు పంపిణీ చేయకుండా వాలంటీర్లను అడ్డుకోవడం దుర్మార్గమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం రాయదుర్గంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు వాలంటీర్లు అంటే ఎప్పుడూ గిట్టదన్నారు. దీంతోనే నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డు పెట్టుకుని పింఛన్ల పంపిణీని అడ్డుకున్నారన్నారు. ఓటమి భయంతోనే ఇలా చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలకు తెలుసు అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం అధ్యక్షులు పోరాళు శిల్ప, మాజీ అధ్యక్షులు గౌని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, మునిసపల్ వార్డు సభ్యులు మంజునాథ, గోవిందరాజులు, సంజీవప్ప, జడ్పిటిసి మల్లికార్జున, వైకాపా నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : నిమ్మగడ్డ ప్రసాద్‌తో కోర్టును ఆశ్రయించి వాలంటీర్లతో పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం చంద్రబాబుకు తగదని వైసిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రామలింగప్ప, పట్టణ అధ్యక్షుడు బి.సుంకప్ప అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ఓటమి భయంతోనే వాలంటీర్లతో పింఛన్ల పంపిణీని అడ్డుకున్నారన్నారు. ఇసి నిర్ణయంతో వృద్ధులు, వికలాంగులు వితంతువుల తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వెంకటేశులు, ప్రతాప్ పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ప్లేస్‌మెంట్ వ్యాలీ

'మహతి' అధినేత గణేశం ముత్యాలరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం



బ్రోచర్లను విడుదల చేస్తున్న 'మహతి' ప్రముఖులు

అన్నివర్గాల ప్రజలకూ మారుతి గ్రూప్ అందుబాటులో ఉంటుందని మహతి గ్రూప్ అధినేత గణేశం ముత్యాలరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఆర్‌డిటి మైదానం సమీపంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కస్టమర్లు, ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో మహతి గ్రూప్ నూతన ప్రాజెక్ట్ ప్లేస్‌మెంట్ వ్యాలీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలతోపాటు పలు రాష్ట్రాల ప్రజలు మహతి గ్రూపును ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా మహతి గ్రూప్ సొంతింటి కల నెరవేర్చే రీతిలో ప్రత్యేకతలను రూపొందిస్తూ ముందుకెళ్తోందన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం రాప్తాడు వద్ద నేషనల్ హైవేకు ఆనుకుని ప్రజెంట్ వ్యాలీ 15 ఎకరాల్లో హైవే కౌంటింగ్ ప్రాజెక్టు, ఆలమూరు రుద్రంపేట బైపాస్‌కు అతి సమీపంలో జిఎంఆర్ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజల సౌకర్యార్థం బ్యాంకు రుణ సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమోహన్, జిఎంఆర్ ప్రతినిధి తిరుపతయ్య, రియల్ ఎస్టేట్ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఖాతాదారులు కస్టమర్లు, పాల్గొన్నారు.

'అనంత' టికెట్‌పై జనసేన నాయకుల ఆగ్రహం

సర్దిచెప్పిన జిల్లా అధ్యక్షులు వరుణ్

ప్రజాశక్తి-అనంతపురం



నాయకులకు సర్దిచెబుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్

అనంతపురం అర్బన్ నియోజకవర్గం చివరి నిమిషం వరకూ జనసేన పార్టీకి కేటాయిస్తామని ఆఖరిలో టిడిపి అభ్యర్థిని ప్రకటించడం పట్ల జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు బగ్గుమన్నారు. ఆదివారం స్థానిక సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జనసేన నాయకులు, వీరు మహిళలు మాట్లాడుతూ దాదాపు దశాబ్ద కాలంపాటు పార్టీ కోసం కష్టపడి పనిచేశామన్నారు. ఎమ్మెల్యేగా వరుణ్‌ను గెలిపించుకుంటే జనసేన బలపడుతుందని క్షేత్రస్థాయిలో కలియతిరిగామన్నారు. కుటుంబపరంగా.. వ్యాపార పరంగా.. ఎంతో సమయాన్ని కేటాయించినా తమ త్యాగాలకు విలువ లేకుండా చేశారని వాపోయారు. రాయలసీమలోనే బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన వరుణ్‌కే టికెట్ కేటాయించకపోతే ఇంకెవరికి ఇస్తారని ప్రశ్నించారు. పొత్తుధర్మం అంటే పొత్తులో ఉన్న అన్నిపార్టీలు పాటించాలిగానీ, త్యాగాలు మనకు.. ఫలాలు వారికా అని నిలదీశారు. దీంతో కలగజేసుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మీ ఆవేదనను అర్థం చేసుకోగలనని, పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండాలన్నారు. టికెట్ రాలేదన్న ఆవేదన తనకు ఎంత ఉందో.. తనకు రాలేదన్న ఆక్రందన మీ కళ్లల్లో కనిపించడం మరింత కలచివేస్తోందన్నారు. అయినా అధినేత పవన్‌కళ్యాణ్ మనపైన ఉంచిన నమ్మకాన్ని నిలుపుదామన్నారు. ఈ సమావేశంలో జనేసేన జిల్లా నగర కమిటీ సభ్యులు, నాయకులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కామ్రేడ్ తమ్మినేని రంగన్న

వర్ధంతి కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామానికి చెందిన దివంగత సిపిఐ నాయకులు తమ్మినేని రంగన్న పేదల కోసం చేసిన కృషి మరువలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కొనియాడారు. రంగన్న వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగన్న పేదల పక్షపాతిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ముఖ్యంగా పేదలందరికీ భూములు పంచాలని, ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని, రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నో ఉద్యమాలను నడిపిన వ్యక్తి అన్నారు. ఆయన జీవితాన్ని పేదల కోసం అంకితం చేశారన్నారు. రంగన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు రంగన్న స్వగ్రామం ఛాయాపురం గ్రామంలో స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రంగన్న కుమారుడు టి.రాజా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, ఎర్రిస్వామి, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, నాయకులు మల్లికార్జున, మనోహర్, రామాంజనేయులు, చెన్నరాయుడు, మల్ల రాముడు, సంగప్ప, శ్రీధర్, మల్లేష్, మల్లేష్, సుల్తాన్, మల్లికార్జున, నారాయణమ్మ, ప్రసాద్, హారుణ్ రషీద్, నిరంజన్‌గౌడ్, మంజు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడిని..ఆశీర్వదించండి..

ప్రజాశక్తి-గార్లదిన్నె

నిరుపేద కుటుంబం నుంచి వచ్చి సామాన్య కార్యకర్తగా ఉన్న తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు కోరారు. ఆదివారం మండలంలోని ముకుందాపురం, యర్రగుంట్ల, కేకే తండా, కొట్టాలపల్లి, కమలాపురం గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నాయకులు పెన్నోబుళేసు, నరేందర్‌రెడ్డి, వెంకటనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-నార్పల

రాష్ట్రంలో రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించేది టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనను తాను డ్రైవర్‌గా అభివర్ణించుకోవడం ఇందుకు నిదర్శనమన్నారు. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా చంద్రబాబు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం మాత్రం పూర్తిగా వెనుకబడిందన్నారు. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని ఎద్దేవా చేశారు. ప్రజలందరి కోసం నిలబడే నాయకుడు చంద్రబాబుతోనే యువతకు భరోసా అన్నారు. యువత భవిత మారాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలన్నారు.

మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం



పద్మజకు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న కాలవ శ్రీనివాసులు

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపైనే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తొలి సంతకం చేస్తారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. రాయదుర్గంలోని 23వవార్డు సభ్యురాలు పద్మజ, నాగేంద్ర దంపతులతోపాటు 25 కుటుంబాలు ఆదివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు పాలన అత్యవసరమన్నారు. అదేవిధంగా రాయదుర్గంలో టిడిపి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు ఎప్పుడో ఫిక్స్ అయ్యారన్నారు. ఆ మేరకు ప్రజలు దృఢ నిశ్చయంతో ఉన్నారన్నారు. 2014-19 కాలంలో రాయదుర్గంలో తాను అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. మరికొన్ని అర్ధాంతరంగా ఆగాయన్నారు. త్వరలో రాయదుర్గం నియోజకవర్గం కోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేస్తామన్నారు. 2024- 29 కాలంలో నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తామో చెబుతామన్నారు. తనకు నియోజకవర్గంపై స్పష్టమైన అవగాహన ఉందని, ప్రతిపల్లెనూ కనీసం ఐదు నుంచి పదిసార్లు పర్యటించినట్లు వివరించారు. రాయదుర్గం అభివృద్ధిపై మేనిఫెస్టోను తయారు చేసి వచ్చే ఐదేళ్లలో వాటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా అనేకమంది ఉపాధ్యాయ నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సిఎం జగన్ మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. చంద్రబాబు చెప్పిన మేరకు తాను సీఎం అయ్యాక తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే పెట్టి 100 రోజుల్లోగా నియామకాలు చేస్తామన్నారు. జాబు రావాలంటే బాబు రావాలన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు రాష్ట్రంలో ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాసులు, సతీష్‌కుమార్, గంగాధర్, సీనా, ఎరిస్వామి, భీమా, అనిల్, తిప్పేస్వామి, నగేష్, వేణు, ప్రసన్న, వెంకటేష్, ప్రకాష్, గోవింద, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాయదుర్గం నియోజకవర్గం ఇన్చార్జ్ కరేగౌడ్ర మంజునాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గెలవలేకనే వాలంటీర్లపై ఈసీకి ఫిర్యాదు

రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌రెడ్డి

వాలంటీర్ల సేవలు కొనసాగితే వచ్చే ఎన్నికల్లో గెలవమని భావించిన టిడిపి అధినేత చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను అడ్డు పెట్టుకుని వాలంటీర్ల సేవలను నిలిపివేయించారని రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో జగనన్న వెంట జన సునామీ నడుస్తోందన్నారు. రాత్రి ఒంటి గంటయినా ఆయనను చూసేందుకు జనం ఎదురు చూస్తున్నారన్నారు. జనం గుండెల్లో నిలిచిపోయేందుకు జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కారణమన్నారు. ఆయా పథకాల లబ్ధి పొందుతున్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి సిఎంను చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోవైపు ప్రజలకు మంచి చేసి ఓట్లు అడిగే పరిస్థితి లేని చంద్రబాబు, వైసిపి అభ్యర్థులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. 14 ఏళ్లు సిఎంగా పని చేసిన చంద్రబాబు, 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ మంత్రులు, ఎమ్మెల్యేలుగా పని చేసిన పరిటాల కుటుంబం చేసిన అభివృద్ధిని చూపించలేకపోతున్నారన్నారు. 3 వేలమందిపై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కేసులు పెట్టించాడని పరిటాల సునీత ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. తాను 30 కేసులు ఎక్కడైనా అక్రమంగా పెట్టినట్లు చూపించాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్లలో ఎక్కడా అక్రమ కేసులు లేవని, దాడులు, హత్యలు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు లేవన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాప్తాడులో పరిటాల కుటుంబం గెలవలేమని భావించి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. జిల్లాలో ఎన్నడూ పార్టీ జెండా మోయని వారికి టికెట్లు వచ్చి వందల కోట్లు వసూళ్లు చేశారని ఆరోపించారు. దీంతోనే ఆ పార్టీలో తిరుగుబాటు మొదలైందన్నారు. అనంతపురం, గుంతకల్లులో టిడిపికార్యాలయాలకు నిప్పు పెట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మీ పార్టీ కేడరే మీమీద తిరుగుబాటు చేసిందన్నారు. ఇవన్నీ ప్రజలు గమణిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కనగానపల్లి జెడ్పీటీసీ మారుతి, రామగిరి వైసీపీ మండల కన్వనర్ క్రా హనుమంతురెడ్డి, వైసీపీ నాయకులు ధనుంజయయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కుట్రలు, కుతంత్రాలకు 'బాబు' బ్రాండ్ అంబాసిడర్

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ



వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

కుట్రలు, కుతంత్రాలకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో క్షేత్రస్థాయిలో విశేష సేవలు అందిస్తున్న వాలంటీర్లపై దుర్మార్గపు ఆలోచనలు చేయడం దుర్మార్గమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం ఉరవకొండలోని ఇందిరానగర్‌లో 'ఇంటింటికి మన విశ్వన్న' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లుగా నిరాటంకంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న వాలంటీర్ల నిలిపివేయడం దారుణమన్నారు. సిటిజన్స్ ఫర్ డెమాక్రసీ సంస్థ ముసుగులో చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్‌కుమార్ సాయంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారన్నారని ఆరోపించారు. వాలంటీర్లు అంటే చంద్రబాబు అండ్ కోకు భయం పట్టుకుందన్నారు. అందుకే ఈసీకి తప్పుడు ఫిర్యాదులు చేయించారని వెల్లడించారు. చంద్రబాబు తీరుతో రాష్ట్రంలో బలి అవుతోంది వాలంటీర్లు కాదని, అవ్వా,తాతలు, వికలాంగులు, సంక్షేమ పథకాలు తీసుకుంటున్న లబ్ధిదారులు బలి అయ్యారన్నారు. నిమ్మగడ్డ రమేష్‌కుమార్ కూడా తన సామాజిక వర్గానికి లాభం చేకూర్చాలని మేథావుల ముసుగులో 64 లక్షల మంది పెన్షనర్ల నోట్లో మట్టికొట్టారన్నారు. వారి ఉసురు టిడిపికి తప్పక తగులుతుందన్నారు. గతంలో కూడా రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా పని చేసిన నిమ్మగడ్డ ప్రసాద్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈసీ తన నిర్ణయాన్ని పునరాలోచన చేసి వృద్ధులు, వికలాంగులకు అవస్థలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలుపుకున్నాం...

మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి రోడ్డు వేసిన తరువాతనే గ్రామంలో అడుగుపెడతానని నాడు చెప్పానని చెప్పినట్లుగానే నేడు మాట నిలుపుకున్నామని వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ మరింత మేలు జరగాలంటే మళ్లీ వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచి వీరాంజినేయులు, నాయకులు శివ, సిద్ధప్ప, తిప్పారెడ్డి, రాజా, మల్లికార్జున, తేజోనాథ్, ఆశోక్‌కుమార్, కౌడికి గోవిందు, ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే ఇంటింటికీ కొళాయి

టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు



ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు

వచ్చే ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఇంటింటికీ కొళాయి అందించేందుకు కృషి చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు తిమ్మాపురం, గాండ్లపాడు, పోతిరెడ్డిపల్లి, కొండేపల్లి, తక్కలపల్లి తదితర గ్రామాల్లో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో నీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ విషయమై అనేమార్లు అధికారులు, నాయకులకు విన్నవించినా పట్టించుకోలేదని మహిళలు వాపోయారు. ఇందుకు బండారు శ్రావణిశ్రీ స్పందిస్తూ వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రతి ఇంటికీ కొళాయి అందిచేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. వైసిపి నాయకులు ఇసుకను అక్రమ రవాణా చేసి రూ.వేల కోట్లు దండుకున్నారన్నారు. విచ్చలవిడిగా ఇసుకను తరలించడంతో భూగర్భజలాలు ఇంకిపోయి బోర్లు ఎండిపోయి రైతులు నాశనమయ్యారన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించడంతోపాటు అభివృద్ధి గాడిన పడాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబును సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బాల రంగయ్య, నాయకులు కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌నాయుడు, గోవర్ధనరాజు, రామమునిరెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, బ్రహ్మయ్య, రంగయ్య, శ్రీనివాసులునాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, దస్తగిరి, రామచంద్రనాయుడు, జయచంద్రారెడ్డి, రవికుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని సాగనంపుదాం : పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ



మహిళలతో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని సాగనంపి టిడిపిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉరవకొండలోని బ్రాహ్మణ, తలారి, మాలగేరి వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అనంతరం టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించి టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమసింహా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మల్లికార్జున, పెద్దతిప్పయ్య, సునీల్, రామ్మోహన్‌చౌదరి, సురేష్, శంకరప్ప, ప్రతాప్‌నాయుడు, కంచరాముడు, పురుషోత్తం, రమేష్, వెంకటేష్, నాగేంద్ర, అంజి, ధనంజయ, మారెన్న, వీరయ్య, రామచంద్ర, మల్లికార్జున, మల్లి, భాస్కర్, వెంకటేశులు అలిమినేని హర్షవర్ధన్, వెంకటాద్రి పల్లి మాజీ సర్పంచులు వెంకటేశులు, రాసినేని తిమ్మనాయుడు, తమ్మినేని రాధాకృష్ణ, జగదీష్, నెట్టెం భాస్కర్, మాలపాటి వెంకటరమణ, వెంకటేశులు, నాగభూషణం, కోనాపురం జయరాములు, ధనంజయ, శశిభూషణ, వడ్డే నారాయణస్వామి, రామ్మోహన్, నారాయణస్వామి, ధనంజయ, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

టీ దుకాణాల్లో చోరీ

గుత్తి : పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న రెండు టీ షాపుల్లో శనివారం రాత్రి చోరీ జరిగింది. గోల్డెన్ కేఫ్ అనే టీ దుకాణంలో గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. షాప్ కు ఉన్న షట్టర్ తాళాలను తొలగించి దుండగులు లోనికి చొరబడ్డారు. అందులో ఉన్న నగదు, సిగరెట్ బండిళ్లను దోచుకెళ్లారు. అలాగే టీ టైం అనే దుకాణంలో దొంగలు ప్రవేశించి నగదు, వస్తువులను ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

మామిడి చెట్లు అగ్నికి ఆహుతి



అగ్నికి ఆహుతైన చెట్లను చూపుతున్న రైతు

నార్పల : మండల మండల కేంద్రంలో రైతు బాలనాగి బయన్నకు చెందిన 130 మామిడి చెట్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో సుమారు రూ.5లక్షల వరకూ నష్టం వాటిల్లింది. రైతు బయన్న తెలిపిన వివరాల మేరకు తనకున్న 2.30 ఎకరాల పొలంలో ఎనిమిది ఏళ్లుగా మామిడి చెట్లు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి 130 మామిడి కాయలు కాసిన చెట్లు కాలిపోయాయని వాపోయారు. దీంతో రూ.5లక్షల వరకూ నష్టం వాటిల్లిందన్నారు.

ఎస్ఎస్ యశోద ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న యశోద ఆసుపత్రి నిర్వాహకులు

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీచైతన్య కళాశాల పక్కన నూతనంగా నిర్మించిన ఎస్ఎస్ యశోద ఆసుపత్రిని విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరామయ్య, సర్జన్ రామస్వామినాయక్, ఎండీ యశోద ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం నడిబడ్డన ఆధునిక హంగులతో మల్టీ స్పెషాలిటీ సేవలతో యశోద ఆసుపత్రిని ప్రారంభించినట్లు ఎలిపారు. 11ఏళ్లు సుదీర్ఘంగా అనంతపురం ప్రజలకు తమవంతు సహకారం అందిస్తూ మరింత మెరుగైన వైద్యసేవలను అందించడానికి 50 పడకలతో ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు చంద్రమోహన్, పవన్‌కుమార్‌రెడ్డి, ఆనంద్, శశిధర్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బచ్‌పన్ ప్లేస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం రాంనగర్‌లోని బచ్‌పన్ ప్లే స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నీలం రాజశేఖర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పాఠశాల చైర్మన్ దాదా గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ డాక్టర్ మూడే సందీప్, డాక్టర్ హేమలత, డాక్టర్ సునీత, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. బాల బాలికలు ఎంతో ఉత్సాహంతో నృత్యాలు, ప్రదర్శనలు, నిర్వహించి ఆకట్టుకున్నారు. బుడి బుడి అడుగులు బోసి నవ్వులతో అలరించారు. కరాటే, తైక్వాండో ప్రదర్శనలు. దేహంపై బండ పగులగొట్టడం, ఒక్క చేతితో ఐస్ గడ్డలు పగుల గొట్టడం వంటి ప్రదర్శనలు ప్రత్యేకంగా నిలిచాయి. అనంతరం ఛైర్మన్ షాలి దాదాగాంధీ, ప్రిన్సిపల్ లక్ష్మి సరితారెడ్డి చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అర్బన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ప్రారంభించారు. ఆదివారం రామ్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయానికి కుటుంబికులు, స్నేహితులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య కావడం, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరడం ఖాయమన్నారు. అందుకోసం పార్టీ కోసం పని చేసిన ముఖ్య నేతలు, కార్యకర్తలు, ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు అందరినీ ఇంటింటికీ వెళ్లి కలిసి ఎన్నికల ప్రచారంలోకి తీసుకొస్తామన్నారు. అందరి ధ్యేయం టిడిపి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఒక్కటే అన్నారు. అందు కోసం అధిష్టానం తనకు ఎమ్మెల్యే సీటు అవకాశం కల్పించిందన్నారు. సాయ శక్తులా ప్రజలందరి మద్దతు కూడగట్టి ఎన్నికల్లో విజయబావుట ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రంజాన్ కానుకలు పంపిణీ

రాయదుర్గం : పట్టణంలోని మక్కా మస్జిద్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు ఆదివారం కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ ఖాజీ మహ్మద్ సైఫుల్లా, కమిషనర్ కిషోర్, రాయదుర్గం అంజుమన్ అజ్మతుల్ ఇస్లాం అధ్యక్షులు బ్రెడ్ సర్మాస్ అడ్వకేట్ వహాబ్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వలిబాషా మాట్లాడుతూ రంజాన్ మాసంలో దానం చేయడం పుణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మక్కా మసీద్ యువత ఆర్గనైజేషన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, గౌరవాధ్యక్షులు కొలిమి సలాం, మక్కా మసీద్ ముతవల్లి ఖలీల్, సెక్రటరీ యునుస్, ఆయూబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి : పట్టణంలోని ఇస్లామిక్ లైబ్రరీలో జమాతే ఇస్లామీ హింద్ (జెఐహెచ్) ఆధ్వర్యంలో ఆదివారం పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ముస్లిములకు పవిత్ర మాసం రంజాన్‌ను పురస్కరించుకుని 30 ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జమతే ఇస్లామి హింద్ నాయకులు ఫజులుల్లా, రిజ్వాన్ హాఫీసాబ్, తదితరులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత కారణాలతోనే పార్టీని వీడారు'

రాయదుర్గం : రాయదుర్గం మున్సిపల్ వార్డు సభ్యురాలు పద్మజ తన వ్యక్తిగత కారణాల వల్లే వైసిపిని వీడారని పురపాలక సంఘం అధ్యక్షురాలు పొరాళు శిల్ప తెలిపారు. ఆదివారం స్థానికవిలేకరులతో మాట్లాడుతూ పద్మజ వైసిపిని వీడి టిడిపిలో చేరనున్నట్లు తనకు శనివారమే తెలిసిందన్నారు. దీంఓ తాము కలిసి పార్టీ వీడొద్దని వారించినా వినలేదన్నారు.

నిరుపేద కుటుంబానికి 'అమ్మ' అండ

ప్రజాశక్తి-అనంతపురం



నిత్యావసర సరుకులు, కుట్టుమిషన్‌ను అందజేస్తున్న అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డి

ఇటీవల మృతిచెందిన నగరంలోని 2వ రోడ్డులో నివసిస్తున్న వన్నూరప్ప కుటుంబానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తరిమెల రమణారెడ్డి అండగా నిలిచాడు. వన్నూరప్పకు భార్య వి.రాధతోపాటు పిల్లలు గీతాంజలి, నిహాంత, ప్రసన్న ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో రాధ టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. విషయం తెలుసుకున్న అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తరిమెల రమణారెడ్డి బాధిత కుటుంబానికి రూ.1.50లక్షలను బ్యాంకులో నగదు డిపాజిట్ చేశారు. దీంతోపాటు రూ.40వేలు వెచ్చించి కుట్టు మిషన్ అందజేశారు. అలాగే ఆరు నెలలకు కావాల్సిన రూ.50వేలు విలువజేసే నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేశారు.